ప్రజాజ్యోతి
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
శనివారం 27 సెప్టెంబర్ 2025
పేజీలు : 10





# స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారులు సిద్ధంగా ఉండాలి

- ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల శిక్షణ తరగతులు ప్రారంభం
- రిటర్నింగ్ అధికారులే కీలకపాత్ర
- ఎన్నికల నిర్వహణపై పూర్తిస్థాయిలో అవగాహనతో ఉండాలి
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

# ఓటు అనేది నీ భవిష్యత్తు తలరాత భవిష్యత్తులో పదిమంది తలరాతలు మార్చే ఆయుధం

సొసైటీలో దాగి ఉన్న మేధావులు యువత ఆలోచించాలి గ్రామం మండలం మార్పు జరగాలంటే ఒక మేధావి చేతుల్లో జ్ఞానం ఉంటుంది యువత చేతిలో పట్టుదల ఉంటుంది అందువలన సమాజమా. ఓటు అనేది ఒక తెల్ల కాగితం కాదు ఓటు అనేది నీ భవిష్యత్తు. తలరాత సమాజంలో పదిమంది తలరాతలు మార్చే శక్తి ఉన్న నీ ఆయుధమే ఓటు అంతటి పవిత్రమైన ఓటును దశ దిశగా మలుచుకొని వినియోగించుకోవాలి. ఎవరో వస్తారు మన పని చేసి పెడతారు అనే భ్రమలో బతుకుతున్న యువత సమాజమా.



# వర్షా కాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- రానున్న 48 గంటలు అధికారులు అప్రమత్తంగా ఉండి పరిస్థితి సమీక్షించి తగు చర్యలు చేపట్టాలి
- పశువుల కాపరులు నీటి ప్రవాహ వరద ప్రాంతాలకు, కాజ్ వే ల వద్దకు, మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళవద్దు
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి
- జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వివిధ శాఖల అధికారులు,మండల ప్రత్యేక అధికారులు, ఎం పి.డి ఓ.లు, తహశీల్దార్ లతో
- వర్షాల కారణంగా తలెత్తే పరిస్థితి లపై సమీక్షించిన కలెక్టర్




జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా అప్రమత్తంగా ఉంటూ ప్రాణ, ఆస్తి, పశు నష్టం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి. కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, వి.సి.ద్వారా ఎం.పి.డి.ఓ లు, తహశీల్దార్ లతో వర్షాలపై కలెక్టర్ సమీక్షించారు.

# ముఖ్యమంత్రి యనుమల రేవంత్ రెడ్డి జటప్రోలు బహిరంగ సభలో.

**శ్రీశైలం నిర్వాసితులకు ఇచ్చిన మాటకు.**


**98 జీవో బాధితులు ఎదురుచూపులు.**

**కొల్లాపూర్ సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి.** శ్రీశైలం నిర్వాసితుల భూములు ఇండ్లు సర్వం కోల్పోయారు. ఇంటికి ఒక ఉద్యోగం నష్ట పరిహారంగా 25 లక్షల రూపాయలు ఇస్తామని ప్రజాప్రతినిధులు నిర్వాసితులకు మాట ఇచ్చారు. 1980 సంవత్సరంలో శ్రీశైలం డ్యాం నిర్మాణం కొరకు మూడు తాలూకాలో గ్రామాల ప్రజలు వనపర్తి కొల్లాపూర్ అల్లంపూర్ నిర్వాసితులు సర్వ భూములు కోల్పోయారు. నాటినుండి నేటి వరకు ఉద్యోగాలు వస్తావని నష్టపరిహారాలు ఇస్తారని ప్రభుత్వాలు మారినా మంత్రులు మారినా ఎమ్మెల్యేలు మారినా ఇచ్చిన మాటకు కట్టుబడి లేకపోతున్న ప్రజాప్రతినిధులు, నిర్వాసితులకు.శ్రీశైలం ప్రాజెక్టు నీటి ముంపు నిర్వాసితులకు పక్క రాష్ట్రంలోలో 2011 సంవత్సరంలో 984 పోస్టులు నందికొట్కూరు తాలూకా వారి కేటాయించడం జరిగినది. ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీశైలం నిర్వాసితులకు మిలిగిన 674 ఉద్యోగాలు కల్పించాలని జీవో జారీ చేయడం జరిగినది. కట్ ఆఫ్ డేట్ ను 2005 నిర్ణయించినారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి పూర్తి అన్యాయం జరిగినది. గత ప్రభుత్వ హయాంలో ఉమ్మడి రాష్ట్రంలో మాకు 30-3-1999కటప్ డేట్ నిర్ణయించినారు. మాకు ఇచ్చిన పోస్టులు 105 ఒకసారి మరియు 87 పోస్టులు ఒకసారి మొత్తం కలిపి 192పోస్టులు మాత్రమే మాకు వచ్చినవి మా గ్రామాలు 67 భూ విస్తీర్ణంలో మా భూములు ఎక్కువ పూర్తి నష్టం



జరిగినది. మూడు తాలూకాలో అల్లంపూరు వనపర్తి కొల్లాపూర్ గ్రామాలు ముంపుకు గురయినాయి. ఇప్పటి ప్రభుత్వంపై మా నిర్వాసితులు ఆశలు పెట్టుకున్నారు ముఖ్యమంత్రి గారు మన ప్రియతమ నేత మా ఉమ్మడి మహబూబ్నగర్ ముఖ్యమంత్రి అయినటువంటి యనమల రేవంత్ రెడ్డి సార్ గారు మాకు హామీ ఇవ్వడం జరిగినది కాబట్టి మా కొల్లాపూర్ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు పై పూర్తి నమ్మకంతో నిర్వాసితులు ఉన్నారు.

## బతుకమ్మ,దసరా పండుగలకు గద్వాల నుండి ప్రత్యేక బస్సులు నడపనున్నారు




**గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 26:**బతుకమ్మ పండుగ దసరా పండుగ లకు గద్వాల డిపో నుండి కర్నూల్,హైదరాబాద్ లకు మధ్య ప్రత్యేక బస్సులు నడుపబడును ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోగలరు,పండుగ సందర్భంగా 27 సెప్టెంబర్ తారీకు నుండి అక్టోబర్ 1వతారీకు వరకు మరియు అక్టోబర్ 5 6 తారీకుల్లో స్పెషల్ ఫేర్ వసూలు చేయబడును. 27వ తారీకు సెప్టెంబర్ నుండి ఆరో తారీకు అక్టోబర్ వరకు సూపర్ లగ్జరీ మరియు డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులు తమ టికెట్టు వెనకాల పేరు, ఫోన్ నంబర్లు నమోదు చేసి బస్టాండ్ లో ఏర్పాటు చేయబడిన లక్కీ డ్రా బాక్స్ లో వేయగలరు, లక్కీ డ్రా బాక్స్ లను గద్వాల్,ఐజ,కర్నూలు బస్టాండ్లలో ఏర్పాటు చేయబడినవి.లక్కీ డ్రా రీజనల్ మహబూబ్నగర్ లో డ్రా తీయబడును, డ్రాలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ 25000/-రెండవ బహుమతిగా రూ 15000/- మూడవ బహుమతిగా 10000/-ఇవ్వబడును. కావున ప్రయాణికులందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోగలరు. ప్రయాణికులు అందరికీ దసరా మరియు బతుకమ్మ పండుగలకు శుభాకాంక్షలతో డిపో మేనేజర్ గద్వాల్.

## వ్యక్తి నిర్మాణంతో దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

**- ఆర్ఎస్ఎస్ పాలమూరు విభాగ్ ప్రచారక్ దేవేందర్ రాజు**

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)** వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ పాలమూరు విభాగ్ ప్రచారక్ దేవేందర్ రాజు పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ఎస్ఎస్ సాయి నగర్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక యాదవ సంఘం భవనంలో విజయదశమి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా దేవేందర్ రాజు పాల్గొని ప్రసంగించారు. 1925లో ఆర్ఎస్ఎస్ ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు. హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని తెలిపారు. హిందుత్వం జీవన విధానం విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంఈఓ మద్దిలేటి, స్వయం సేవకులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత పూజలో పాల్గొన్న బి ఆర్ఎస్ మండల నాయకులు..



**దేవరకద్ర సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక అంబేద్కర్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద ఐదవ రోజు అయిన శుక్రవారం అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ పూజా కార్యక్రమంలో మండల ఈ పూజా కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ అధ్యక్షులు బి ఆర్ఎస్ అధ్యక్షులు జెట్టి నరసింహారెడ్డి, పట్టణ అధ్యక్షులు బాలరాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారిని మెకానిక్ అంజి, కే రాజు, ఉస్కిల రాజు, వాసు, నాగరాజు, బాలు, చంద్రశేఖర్, శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి** నాగర్కర్నూల్ జిల్లాలో రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ విభాగం హెచ్చరికల నేపథ్యంలో, అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని, నిరంతరం కురుస్తున్న వర్షాల కారణంగా రాబోయే రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. జిల్లాలో వర్షపాతం కారణంగా ఏర్పడే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ట్రాఫిక్ అంతరాయాలు, చెరువులు, ట్యాంకులు, శిథిలమైన ఇళ్ళు వంటి చోట్లను గుర్తిస్తూ ప్రజలకు ఏవైనా సమస్యలు ఎదురవకుండా మానిటరింగ్ చేయాల్సిందిగా తెలిపారు. నది ప్రవాహ ప్రాంతాల్లో చేపల వేటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నదులు, చెరువులు ప్రవహించే ప్రాంతాల్లో రాకపోకలపై ప్రత్యేక దృష్టి సారించాలని విద్యుత్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని,విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు .వేలాడుతున్న విద్యుత్ వైర్లను వెంటనే తొలగించి, ప్రాణనష్టం జరగకుండా చూడాలని,లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి,పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.అత్యవసర పరిస్థితులలో తక్షణమే స్పందించి ప్రధాన కార్యాలయంలో అధికారులు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని,అధికారులందరూ సమన్వయంతో ప్రజల రక్షణకు అన్నివిభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండి సమన్వయంతో పని చేస్తూ, ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో సగరుల సత్తా చాటాలి

*-సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర పిలుపు*

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సగరుల సత్తా చాటాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర పిలుపునిచ్చారు. నారాయణపేట జిల్లా సగర సంఘం ముఖ్యుల సమావేశం శుక్రవారం మక్తల్ లో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర హాజరై మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో సగరులు నివాసమున్న ప్రతి గ్రామంలో సర్పంచ్ గా, ఎంపిటీసీ గా పోటీ చేయాలని, పోటీ చేసే అభ్యర్థులకు రాష్ట్ర సంఘం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. బిసి కులసంఘాల నాయకులతో మాట్లాడి పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సూచించారు. అక్టోబర్ 12 న జిల్లా నూతన కార్యవర్గం నారాయణపేట జిల్లా సగర సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటుకు వచ్చేనెల అక్టోబర్ 12 వ తేదీన సర్వసభ్య సమావేశం నిర్వహించాలని జిల్లా సగర సంఘం ముఖ్యులు రాష్ట్ర అధ్యక్షులతో చర్చించి నిర్ణయం తీసుకున్నారు. అన్ని గ్రామ సంఘాల కమిటీలు ఈ సమావేశంలో నూతన జిల్లా కమిటీని ఎన్నుకోనున్నారు. జిల్లా



అధ్యక్షులు డాక్టర్ ఆంజనేయులు సగర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర సంఘం గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య సగర, రామాపురం హనుమంత్ సగర, ఆంజనేయులు సగర, అనంత ప్రసాద్ శేఖర్ సగర, వెంకటేష్ సగర, రామకృష్ణ సగర, శంకర్ సగర, మహేష్ సగర తదితరులు పాల్గొన్నారు.


## భారీ వర్షానికి జల మాయమైన రోడ్లు.. ఇబ్బందుల్లో వాహనదారులు..



**దేవరకద్ర సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి** బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోని వల్ల గత రాత్రి నుంచి కురుస్తున్న వర్షానికి రోడ్లన్నీ జలమైపోయాయి. దాని వలన వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షం కూడా నాన్ స్టాప్ గా కురుస్తుంది. డ్రైనేజీ కాలువలు నిండిపోవడం వల్ల పారిశుధ్య కార్మికులు వర్షం నీటిని అనేక ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వలన పోచమ్మ ఆలయం చుట్టూ నీరు నిలిచిపోవడం జరిగింది. అలాగే ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో కూడా నీరు నిలిచిపోవడంతో వాహనదారుల రాకపోకలకు అనేక ఇబ్బందులు తలెత్తాయి. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కారం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు ముక్త కంఠం కోరుతున్నారు. రాత్రి సమయంలో వాహన దారులుఅనేక ఇబ్బందులు పడవలసి వస్తుందని అందుకు వెంటనే ఈ సమస్యను పరిష్కారం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## మా కాలనీ కష్టాలు తీర్చేది ఎవరు..

**ఇల్ల మధ్యలో నిలిచిపోయిన వర్షం నీరు..**



**దేవరకద్ర సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి** మా కాలనీ కష్టాలు తీర్చేది ఎవరు అని ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో గత రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షానికి అమ్మ కాంప్లెక్స్ ఆంధ్ర బ్యాంక్ వెనుక భాగంలో ఉన్న ఇళ్ల మధ్యలో వర్షపు నీరు నిలిచిపోవడం వల్ల ఆ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. నీటి వలన ప్రజలు పిల్లలు వృద్దులు అనేక వ్యాధులకు గురి అవుతున్నారని అందుకు వెంటనే అధికారులు ప్రజా ప్రతినిధులు మా ప్రాంతంలో వర్షం నీరు వెళ్లేందుకుగాను డ్రైనేజ్ ఏర్పాటు చేయాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు. ఎన్నోసార్లు అధికారులకు చెప్పినా కూడా ఎవరూ పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా అధికారులు నాయకులు శ్రద్ధ తీసుకొని వెంటనే కాలనీలో డ్రైనేజ్ ను ఏర్పాటు చేయాలని ప్రజలు ముక్త కంఠంతో కొరుతున్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమంలో చేపడతామని ప్రజలు హెచ్చరించారు.

## విస్తారంగా వర్షాలు... ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ అధికారుల హెచ్చరిక!



**మహమ్మదాబాద్ సెప్టెంబర్ 26( ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలు ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. మహమ్మదాబాద్ మండల పరిధిలో శుక్రవారం అర్ధ రాత్రి నుండి భారీ వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరించినప్పటికీ, వర్షం తీవ్రత ఊహించని విధంగా ఉందని ఈ ఆకస్మిక వర్షం జనజీవనాన్ని అస్తవ్యస్తం చేసింది. ముకర్ల బాద్, గాదిర్యాల, ఆముదాల గడ్డ తండాల్లో చెరువులు నిండి అలుగు పారడంతో రవాణా వ్యవస్థకు అంతరాయం కలిగింది. రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. కొన్ని చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. పంట పొలాలు నీట మునిగిపోయాయి. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు సూచిస్తున్నారు. మండలంలో పడుతున్న భారీ వర్షం కారణంగా రెవెన్యూ గ్రామపంచాయతీ సిబ్బంది అధికారులు అప్రమత్తమయ్యారు. సహాయక చర్యల కోసం కూలిపోవడానికి అవకాశం ఉన్న ఇండ్లను పరిశీలించిన ఆర్ఐ అహమ్మద్ ప్రజలను పునరావాస ప్రాంతాలకు పంపిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు బయటికి రావద్దని అధికారులు సూచించారు.రాబోయే 24 గంటల్లో కూడా తెలంగాణ రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సురక్షితంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## లక్ష్మీదేవి అవతారంలో దర్శనం ఇచ్చిన అమ్మవారు..



**దేవరకద్ర సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని లక్ష్మీ పల్లి గ్రామంలో కనకదుర్గ దివ్య క్షేత్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు శుక్రవారం కనకదుర్గ దివ్య క్షేత్రంలో లక్ష్మీదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మండల పరిధిలోని కనకదుర్గ దివ్య క్షేత్రంలో అమ్మవారికి అర్చకులు ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరణ చేశారు. తదుపరి మహిళలు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. బతుకమ్మ ఆటలు ఆడారు. భక్తుల సందడితో ఆలయం కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి అవతారంలో వాసవి మాత అమ్మవారు..



**దేవరకద్ర సెప్టెంబర్ 26 ప్రజాజ్యోతి** మండల కేంద్రంలో స్థానిక ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం వాసవి మాత మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరణ చేశారు. తదుపరి మహిళలు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సంజీవ చారి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బి ఆర్ఎస్, బిజెపి, కార్యకర్తలు..





**దేవరకద్ర, సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని బి ఆర్ఎస్ పార్టీ చెందిన సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ వెంకటయ్య, మైబు, శీను, గోవర్ధన్, రెడ్డి, వీరితోపాటు బిజెపి పార్టీ చెందిన కార్యకర్తలు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక ఎమ్మెల్యే దేవరకద్ర నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అందుకు తాము కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని కార్యకర్తలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తాము ఎమ్మెల్యే కు అండగా ఉంటామని కార్యకర్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ కమిటీ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారులు సిద్ధంగా ఉండాలి

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల శిక్షణ తరగతులు ప్రారంభం
రిటర్నింగ్ అధికారులే కీలకపాత్ర
ఎన్నికల నిర్వహణపై పూర్తిస్థాయిలో అవగాహనతో ఉండాలి
నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి నాగర్‌కర్నూల్ జిల్లాలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఆర్‌వోలు, ఏఆర్‌వోలకు ఎన్నికల తొలి దశ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు దేవ సహాయం, అమరేందర్, డిప్యూటీసీఓ గోపాల్ నాయక్, డిపిఓ శ్రీరాములు, తదితర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం జారీ చేసిన ప్రతి మార్గదర్శకం, నియమాన్ని కచ్చితంగా పాటించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే ప్రతి అధికారి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, స్థానిక సంస్థల ఎన్నికలు బ్యాలెట్ పత్రాలతో జరుగుతున్నందున అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పక్కాగా చేసుకోవాలని తెలిపారు. నోటిఫికేషన్ వెలువడిన వెంటనే మండల ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, నామినేషన్ల ప్రక్రియను సమయపాలనతో నిర్వహించాలని ఆయన సూచించారు. నామినేషన్ గదిలో గోడ గడియారం తప్పనిసరిగా ఉండాలని, నిబంధనలు పాటిస్తే పోలింగ్, కౌంటింగ్ సజావుగా సాగుతాయని కలెక్టర్ వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారులే అత్యంత కీలక పాత్రధారులని కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు. షెడ్యూల్ విడుదలైనప్పటి నుండి అభ్యర్థుల గుర్తుల కేటాయింపు వరకు పూర్తి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, సొంత నిర్ణయాలు తీసుకోకుండా ఎన్నికల నిబంధనల ప్రకారమే విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించే అధికారి పట్ల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నామినేషన్ల పరిశీలన, గుర్తుల కేటాయింపు వంటి అంశాల్లో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. పారదర్శకతతో, సమయపాలనతో పనిచేస్తే ఎన్నికల నిర్వహణ విజయవంతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. మండల స్థాయిలో ఎన్నికల్లో పోటీ చేస్తే అభ్యర్థులకు నామినేషన్ పత్రాల ప్రక్రియలను అవగాహనతో నింపేలా ప్రతి మండల కేంద్రంలో ఒక అవగాహన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. మాస్టర్ ట్రైనర్స్ అందించే ఎన్నికల శిక్షణ తరగతుల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ శిక్షణ తరగతిలో ఈ శిక్షణ తరగతుల్లో డిఆర్డిఏ అదనపు పిడి రాజేశ్వరి, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, వివిధ శాఖల అధికారులు, ఎన్నికల శాఖ సిబ్బంది, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## కోయిల్ సాగర్ ప్రాజెక్టు వద్ద మూడు గేట్ల ద్వారా నీటి విడుదల..



దేవరకద్ర సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి ఉమ్మడి జిల్లాలోని మధ్యతర హ ప్రాజెక్టు అయిన కోయిల్ సాగర్ ప్రాజెక్టు వద్ద శుక్రవారం అధికారులు మూడు గేట్లు ఓపెన్ చేశారు. తుఫాను కారణంగా వర్షాలు కురుస్తున్నందుకు ప్రాజెక్టులో రోజు రోజుకు నీటిమట్టం పెరగడం వల్ల అధికారులు గేట్లు ఓపెన్ చేయడం జరిగింది. ప్రాజెక్టు కింద ఉన్న ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు. దసరా సందర్భంగా సాగర్ కు సందర్శకుల తాకిడి పెరిగింది. ప్రాజెక్టు వద్ద ఎవరు కూడా సెల్ఫీ ఫోటోలు దిగరాదని అధికారులు సూచించారు.

## శిల్ప కంపెనీ ఉద్యోగి ఆత్మహత్య



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి): శిల్ప కెమికల్ కంపెనీలో ఉత్పత్తి విభాగంలో పనిచేసిన శ్రీనివాస నాయుడు (38) బెడ్ రూమ్లో శు క్రవారం ఉదయం ఆత్మహత్య చేసుకున్న సంఘటన మఖ్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని న్యూ శబరి కాలనీలో చోటు చేసుకుంది. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భార్య ఆలయానికి వెళ్లి వచ్చి మూసి ఉన్న బెడ్రూంలో తెరచ్చి చూడగా ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బంధువులు చెప్పిన వివరాల ప్రకారం విజయనగరం జిల్లా బొబ్బిలి మండలంలోని పిరిడి గ్రామానికి చెందిన శ్రీనివాస నాయుడు కర్ణాటక రాయచూర్ జిల్లా శక్తి నగర్ లో ఉన్న శిల్పాకెమికల్ కంపెనీలో 12 సంవత్సరాలుగా ఉత్పత్తి రంగంలో పనిచేస్తూ ఉండేవాడని గురువారం నైట్ డ్యూటీ చేసి శుక్రవారం ఉదయం మఖ్తల్ లో భార్య పిల్లలతో నివాసం ఉంటున్నాడు అయితే ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. మృతుడి సోదరుడు నవీన్ ఫిర్యాదు మేరకు నమోదు చేసుకున్న మఖ్తల్ పోలీసులు శవాన్ని పోస్టుమార్టం కొరకు మఖ్తల్ సివిల్ ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## గ్రామాలలో పంచాయతీ అధికారులు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలి..




దేవరకద్ర సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి నియోజకవర్గ పరిధిలోని కౌకుంట్ల మండల కేంద్రంలో గత రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండేందుకు గ్రామాలలో ఉన్న పంచాయతీ అధికారులు గ్రామాలలో ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షణ చేయాలని తాహ సిల్దార్ సుందరరాజు కోరారు. శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో పంచాయతీ అధికారులతో సమావేశం నిర్వహించారు. వర్షాల పట్ల చాలా జాగ్రత్తగా తీసుకోవాలని అందుకు పంచాయతీ అధికారంలో కూడా గ్రామంలో నుండి ఎప్పటికప్పుడు తమకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. ఇందులో ఎటువంటి నిర్లక్ష్యం చేయరాదని ప్రతి అధికారి కూడా విధులు సక్రమంగా నిర్వహించి వర్షం పట్ల గ్రామాల్లో ఉన్న పరిస్థితులను తమకు వెంటనే సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువతకు ఆదర్శమూర్తి చాకలి ఐలమ్మ

ఎస్సై శేఖర్ రెడ్డి.



మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 26. మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రములో నేటి యువతకు చాకలి ఐలమ్మ ఆదర్శమూర్తి అని ఎస్ఐ శేఖర్ రెడ్డి. అన్నారు. శు క్రవారం నాడు గండీడ్ మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఐలమ్మ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించాడు అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అరాచకాలను దృష్టిలో ఉంచుకొని నేటి యువత నడుము బిగించి ముందుకు సాగాలన్నారు. రజాకార్లకు చేసిన దాడుల నుంచి పేద ప్రజల పక్షాన నిలబడి భూమి కోసం, భుక్తి కోసం ,వెట్టిచాకిరి విముక్తి కోసం, ఆమె చేసిన కృషి అమోఘమని మండల పార్టీ నాయకులు పేర్కొన్నారు. గ్రామ కమిటీ సభ్యులు నారాయణ ఆధ్వర్యంలో 131వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. దాదాపు వేయి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు.శ్రీనివాస్ రెడ్డి.వెంకన్న. హనుమంత్ రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు బోరు కృష్ణయ్య. రాజు.కిష్టయ్య. రాములు. బాలరాజ్. బస్వరాజ్. నర్సింలు.లక్ష్మయ్య.వెంకటయ్య. బాల్రాజ్. సాయన్న. శ్రీనివాస్. రాజు.రాము. కేశవులు. శేఖర్.వెంకట్ రాములు. తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

జిల్లా ఎస్పీ డి. జానకి



మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 26. మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు జిల్లా ఎస్పీ డి. జానకి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు నిర్వహించారు. అంతరం చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ రైతు ఉద్యమంలో ప్రత్యేక స్థానం సంపాదించారని ఆమె స్ఫూర్తితో సమాజంలో మహిళల పాత్ర మరింత బలోపేతం కావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఏ ఆర్ ఎస్పీ సురేష్ కుమార్ డి.ఎస్.పి ఏ ఆర్ శ్రీనివాసులు. ఏవో రుక్మిణి భాయి. స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్. ఎస్ పి సి సి రామ్ రెడ్డి. ఆర్ ఐ లు కృష్ణయ్య నగేష్.ఆర్ఎస్ఐలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనగర్జన సభను విజయవంతం చేయండి.

*డీకే మాదిగ బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు.*

**కొల్లాపూర్ సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి.** పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ సమావేశంలో జన గర్జన సభను నియోజకవర్గ ప్రజలు కార్యకర్తలు విజయవంతం చేయాలని ప్రకటన చేశారు. ఈనెల 28వ తేదీన అచ్చంపేట నియోజకవర్గంలో నాగర్ కర్నూల్ మాజీ శాసనసభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగు జన గర్జన బహిరంగ సభను విజయవంతం చేయగలరని బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు డీకే మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిరిసిల్ల ఎమ్మెల్యే మాజీ మంత్రి భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు విచ్చేస్తున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలో ఉన్న అన్ని నియోజకవర్గాల్లో ఉన్న మాజీ ప్రజ ప్రతినిధులు ప్రజలు కార్యకర్తలు ముఖ్య నాయకులు కెసిఆర్ అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని, చలో అచ్చంపేట జనగర్జన మహాసభను జయప్రదం చేద్దాం. అదేవిధంగా అధికార పార్టీ చేస్తున్న నయ వంచకపాలనను, 420 హామీలపై ఆరు గ్యారెంటీలపై, ప్రభుత్వాన్ని ప్రశ్నించే తత్వం ప్రతి ఒక్కరిలో ప్రతి



కార్యకర్తకు ఉండాలని, డీకే మాదిగ కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడారు. కొల్లాపూర్ నియోజక వర్గం నుంచి అత్యధిక సంఖ్యలో వేలాదిగా కార్యకర్తలు తరలి జనగర్జన మహాసభను విజయవంతం చేయాలని ఒక ప్రకటన చేశారు. డికే మాదిగ బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు.

# ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన ఉన్నత విద్య లభిస్తుంది.

*మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో ప్రిన్సిపాల్ సుధీర్ కుమార్.*

**కొల్లాపూర్ సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి.** తెలంగాణ ప్రభుత్వం మరియు ఇంటర్మీడియట్ బోర్డు వారి ఆదేశాల మేరకు స్థానిక కొల్లాపూర్ పట్టణం లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో, మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో కళాశాల ప్రిన్సిపాల్ సుధీర్ కుమార్. విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థులను ఉదేశించి మాట్లాడుతూ. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన ప్రమాణాల తో ఉచిత విద్య లభిస్తుందని, విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము జూనియర్ ప్రభుత్వం కళాశాలల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు, విద్యార్థుల అభివృద్ధి లో అటు అధ్యాపకుల పాత్ర ఎంత ముఖ్యమో ఇటు తల్లిదండ్రుల పాత్ర అంతే ముఖ్యం, అందుకే విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగింది. అందుబాటులో భాగంగా తల్లిదండ్రుల అభిప్రాయాలు కళాశాల యాజమాన్యం తెలుసుకున్నారు, విద్యార్థును ప్రతిరోజు మరువకుండా కాలేజీలకు




పంపించగలరని అదేవిధంగా మేము బోధించిన విద్యా బోధనలు కూడా మీరు ఇంటిదగ్గర మరల విద్యార్థులకు వివరించండి అని మాట్లాడారు. విద్యార్థుల హాజరు మెరుగు పరచాలని క్రమం తప్పకుండ కళాశాలకు పంపాలని సూచించారు, రాబోయే పరీక్షలకు విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా చూసే భాద్యత మనపై ఉందని మాట్లాడారు. వారి భవిష్యత్ మన చేతులలో ఉందని తెలిపారు. కార్యక్రమం. ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఓటు అనేది నీ భవిష్యత్తు తలరాత భవిష్యత్తులో పదిమంది తలరాతలు మార్చే ఆయుధం.

*ఓటు అనేది తెల్లకాగితం కాదు.*

*గెలిస్తే పదవి ఓడిపోతే అనుభవం.*

**కొల్లాపూర్ సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి.** సొసైటీలో దాగి ఉన్న మేధావులు యువత ఆలోచించాలి గ్రామం మండలం మార్పు జరగాలంటే ఒక మేధావి చేతుల్లో జ్ఞానం ఉంటుంది యువత చేతిలో పట్టుదల ఉంటుంది అందువలన సమాజమా. ఓటు అనేది ఒక తెల్ల కాగితం కాదు ఓటు అనేది నీ భవిష్యత్తు. తలరాత సమాజంలో పదిమంది తలరాతలు మార్చే శక్తి ఉన్న నీ ఆయుధమే ఓటు అంతటి పవిత్రమైన ఓటును దశ దిశగా మలుచుకొని వినియోగించుకోవాలి. ఎవరో వస్తారు మన పని చేసి పెడతారు అనే భ్రమలో బతుకుతున్న యువత సమాజమా. మనమే అనుకొని సమస్యను తీర్చలేమా అనే ఆలోచన పట్టుదల రావాలి. పదవి అనేది బాధ్యత అనేది ఒకరు ఇస్తే వచ్చేది కాదు. ఆలోచించండి మిత్రమా,యువత యువతరంలో కూడా మేధావితత్వం ఉన్నది. కానీ ఆ మేధావి తత్వాన్ని బానిసకు చెడు అలవాట్లకు



ఉపయోగిస్తున్నారు, ఒక్కసారి ఆలోచన చేయి మిత్రమా, రాజకీయాల్లోకి రావాలి చదువుకున్న యువకులు ముందుకు రావాలి రాజకీయాలు చేయాలి ఈరోజు వార్డు మెంబర్లు గా సర్పంచులుగా .లు గా.పోటీ లలో వుండాలి. ఎలక్షన్లో ఓడిన గెలిచిన యువకులకు గ్రామ అభివృద్ధి పైన అనుభవం వొస్తది, ఈరోజు ముఖ్యమంత్రులు అయిన ప్రధాన మంత్రులు అయిన వాళ్ళు కూడా తల్లి కడుపులో ఉండి 9 నెలలకే జన్మిస్తారు. 11 నెలలకు ఎవరు జన్మనివ్వరు. మనిషి పట్టుదల గమ్యం లక్ష్యం ఉండాలి. గెలుస్తే పదవి ఓడితేఅనుభవం. ఒకడికి భయపడడం మానుకోనీ ఓటు .గుడి .పేరు. తోనో కులం. పేరుతోనో అమ్ముకోకు. ఓటు అనేది ఒక తెల్ల కాగితం కాదు. ఓటు అనేది నీ భవిష్యత్తు తలరాత. సమాజంలో పదిమంది తలరాతలు మార్చే. ఆయుధం నీ ఓటు అంతటి పవిత్రమైన ఓటును అమ్ముకోకూ మిత్రమా.

## నారాయణపేట కు మహర్దశ..

**దేశంలో వెనుకబడిన జిల్లాగా నారాయణపేట ఎంపిక..**

**ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేసిన బీజేపీ ఉమ్మడి మండల ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్..**



**మాగనూర్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)** ఇటీవల దేశంలోనే వెనుకబడిన ప్రాంతాలుగా వంద జిల్లాల పేర్లతో జాబితాను రిలీజ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది, ఈ జాబితాలో తెలంగాణ నుంచి (వ్యవసాయ రంగంలో) ఎంపికైన నారాయణపేట జిల్లా– రాబోయే ఆరేళ్ల వరకు జిల్లాలోని వ్యవసాయ అవసరాలకు, పనిముట్లకు, యంత్రాలు, మిషనరీ, ఇతర అవసరాలకు భారీగా కేంద్రం నుంచి ప్రత్యేక నిధుల మంజూరుకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన (అస్పరెంట్స్ జిల్లాల జాబితా) నారాయణపేటలో ఉండటం సంతోషకరం ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోడీ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసారు, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో మరో అరెళ్లపాటు జిల్లా రైతాంగానికి భారీగా నిధులు– వ్యవసాయ రుణాలు, పరికరాలు,భారీగా నిధులు ఇవ్వబోతుందనారు. ఉమ్మడి మండలాలు మాగనూర్కృష్ణ ప్రజలందరి తరుపున కేంద్రం ప్రభుత్వానికి, ప్రధాని మోడీ గారికి ఎంపీ అరుణమ్మ గారికి ప్రత్యేక ధన్యవాదలు తెలియజేశారు.

## నర్వలో ఘనంగా చాకలి ఐలమ్మ 130 వ జయంతి



**నర్వసెప్టెంబర్26( ప్రజాజ్యోతి)** నారాయణపేట జిల్లానర్వ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో రజక సంగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ 130 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారులు జగన్నాథం, జిల్లా ఉపాధ్యక్షులు బాబుజిల్లా కార్యవర్గ సభ్యులు బొజ్జన్నమండల అధ్యక్షుడు రవి, మండల ప్రధాన కార్యదర్శి బోలుబండ శివకుమార మండల సలహాదారులు అంజి లంకాల కోశాధికారి నరేష్ మండల నాయకులు వెంకటేష్ రమేష్ .అనిల్, బోలుబండ జలంధర్,బోలుబండ ప్రభు, బోలుబండ భరత్ బాలు గ్రామ పెద్దలు రవీందర్ రెడ్డి,శరణప్ప,డా. శంకర్, అజిత్ రెడ్డి, పెద్దింటి ఆంజనేయులు,,సద్దలి ఆంజనేయులు,రెడ్డి, గద్దం నర్సింలు నర్వ గ్రామ అధ్యక్షులు లక్ష్మణ్, గ్రామ పెద్దలు ఎర్ర బుచ్చన్న వెంకట్ రాములు, కోట్ల శేఖర్ ప్ప , వెంకటన్న, చిన్న హనుమంతు, నర్సింలు, అనుకొండ నర్సింలు, , ఎర్ర రాములు, ఎల్లప్ప, బుద్ద శీను, కోట్ల శ్రీను, అనుగొండా బుచ్చన్న, బుద్దన్నా,తెలిపారు ఆంజనేయులు,గోపాల్ సురేష డ్రైవర్ బాలప్ప నాగరాజు బాలరాజు ఇట్టి కార్యక్రమానికి వివిధ గ్రామ నాయకులు మరియు మండల నాయకులు గ్రామ పెద్దలు పాల్గొని ఈ యొక్క కార్యక్రమం విజయ వంతం చేసి నందుకు ధన్యవాదాలు తెలిపారు

# వీరవనిత చాకలి ఐలమ్మ 131 వ జయంతి వేడుకలు.

త్యాగాల ధైర్యం సామాజిక సమానత్వానికి మార్గదర్శకం చాకలి ఐలమ్మ.

కొల్లాపూర్ సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి. భూములను ఆక్రమించుకుంటున్న నిజాం రజాకర్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ. 131వ జయంతి వేడుకలను చాకలి ఐలమ్మ చిత్రపటాన్ని పెట్టి పూలమాలను సమర్పించిన కొల్లాపూర్ పాలమూరు విశ్వవిద్యాలయంలోని పీజీ కాలేజీ బృందం. చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా పీజీ కాలేజీ యాజమాన్యం విద్యార్థినీలు విద్యార్థులు కలిసి వేడుకలను ఘనంగా నిర్వహించారు, పీజీ కాలేజీ ప్రిన్సిపల్ మాట్లాడుతూ. భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల కోసం పోరాడి రజాక్లు పంపించిన దొరగాడు ఇంతకంటే ఇంక నన్ను ఏవిధంగా నష్టపెట్టగలడు' అని తనలో తాను ప్రశ్నించుకొన్నది. నీ దొరోడు ఏం చేస్తాడ్రా' అని మొక్కవోని ధైర్యంతో రోకలి బండ చేతబూని గూండాలను తరమి కొట్టింది. కాలినడకన వెళ్లి దొరకు సవాలు విసిరింది. అయిలమ్మ భూపోరాటం విజయంతో పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడిచేసి ధాన్యాన్ని ప్రజలకు పంచారు. అలాగే 90 ఎకరాల దొర భూమిని కూడా ప్రజలకు పంచారు. అయిలమ్మ భూపోరాటంతో మొదలుకొని సాయుధ పోరాటం చివరి వరకు నాలుగు వేలమంది ఉత్పత్తి కులాల వారు అమరులయ్యారు. 10 లక్షల ఎకరాల భూమి పంపకం జరిగింది. ఆమె పూర్తి పేరు చిట్యాల ఐలమ్మ పుట్టిన గ్రామం కిష్టాపురం రాయపర్తి మండలం వరంగల్ జిల్లా. ఆమె లక్ష్యం ఆశయం సిద్ధాంతాలు రాజకీయ ఉద్యమ పాత్ర తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటం, ఆ సమయంలో దొరల భూస్వాముల



ప్రజలపై దాడులు చేస్తుంటే ప్రజల దగ్గర వడ్డీలు చేస్తుంటే దొరల తుపాకుల తూటాలకు ఎదురు తిరిగి పోరాటం చేసింది. ఆమె భూమి సాగు చేసుకోవడానికి పడ్డ కష్టాలు న్యాయ సమస్యలకు దోపిడీకి వ్యవహరించే ఎన్నో కష్టాలు ఎదురుకొని కుటుంబ జీవనం కొరకు ప్రజల కొరకు పోరాటం చేసింది. భూస్వాములు దొరలు ప్రజలపై చేసే అరాచకాలను చూడలేక ఆమె ఆంధ్ర మహాసభల్లో కమ్యూనిస్టు ఉద్యమాల్లో పాల్గొన్నది. అప్పటినుండి భూస్వాములను దొరలను తరిమి కొట్టడానికి తుపాకీ చేత పార్టీ తరిమి కొట్టి పేద ప్రజలకు న్యాయం చేసే విధంగా పోరాటాలు చేసింది. కార్యక్రమంలో పీజీ కాలేజీ యాజమాన్యం విద్యార్థినీలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షానికి కూలిన ఇండ్లు

ప్రభుత్వం ఆదుకోవాలంటున్న బాధితులు



మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 26. మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు అక్కడక్కడ ఇండ్లు కూలి ఇబ్బంది పడుతున్న బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. గండీడ్ మండల పరిధిలో పెద్ద వార్వల్ గ్రామంలో గురువారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు నీరెటీ అంజిలయ్య ఇల్లు కూలిపోవడం వల్ల ఉండడానికి ఇల్లు లేక దిక్కు తోచని స్థితిలో ఉన్నానని అన్నారు. ఇల్లు కూలిపోవడం వల్ల ఇంట్లో ఉన్న వంట సామాగ్రి అన్ని మట్టిలో నీటిలో కలిశాయని ఆయన తెలిపారు. వంట సామాగ్రి లేక ఇబ్బందులకు గురవుతున్నామని ఆయన తెలిపారు. ప్రభుత్వం తక్షణం స్పందించి నన్ను ఆదుకొని ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందించాలని ఆయన తెలిపారు.

# రికార్డు రూమ్ ను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



మహబూబ్ నగర్ సెప్టెంబర్ 26 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ కలెక్టరేట్ ఏ ఓ తో కలిసి శుక్ర వారం ఐ డి ఓ సి లో గల రికార్డు రూమ్ పరిశీలించడం జరిగింది. ఫైల్స్ ను జాగ్రత్తగా భద్రపారుచుకోవాలని రికార్డు సెక్షన్ సిబ్బందికి సూచించడం జరిగింది. అలాగే అన్ని సెక్షన్స్ కలియ తిరిగి సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగింది.

# కరెన్సీ నోట్లతో భక్తిని చాటుకున్న భక్తులు..1,11,111 రూపాయలతో అమ్మవారి అలంకరణ పెద్ద మారూర్..

మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు కరెన్సీ నోట్లతో...



చిన్నంబావి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి): దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు అమ్మవారు మహాలక్ష్మి దేవి అవతారంలో వైభవంగా దర్శనమిచ్చారు. మండల కేంద్రంలోని పెద్ద మారూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన భవానీ మాత ఆధ్వర్యంలో ప్రత్యేక రూపంలో అమ్మవారిని రూ. 1,11,111 కరెన్సీతో అలంకరించడం విశేషం. ఈ అలంకారంలో 1 ? ఒకటే దేవుడు, 11 ? రుద్రులు, ఏకాదశి, భక్తి పర్వం, 111 ? దేవుని నిరంతర జ్ఞాపకం, దైవకరుణ సంకేతంగా భావించబడింది ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి క్షీరన్నం, పూర్ణాలు నివేదన చేశారు. సాయంత్రం మహిళామణులు సామూహిక కుంకుమార్చనలో పాల్గొని భక్తిగీతాలు ఆలపించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సవ శోభను మరింత పెంచాయి. అమ్మవారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై "జై భవాని జై దుర్గమాత" నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.

# మహాలక్ష్మి అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శనం.



కొల్లాపూర్. సెప్టెంబర్ 26 ప్రజాజ్యోతి పట్టణ కేంద్రంలో మహబూబ్ ఫంక్షన్ హాలు పక్కన ఉన్న శమీ వృక్షం కింద మండప ఆవరణలో 5వ రోజు మహాలక్ష్మి అవతారంలో కొల్లాపూర్ ప్రజలకు భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరణ చేశారు. కొల్లాపూర్ ప్రజలను పాడిపంటలు చేసే వ్యాపారాలు సుఖశాంతులతో పిల్ల పాపలతో చల్లగా ఉండాలని దీవించు తల్లి అని వేడుకున్న భక్తులు. తదుపరి రూపాయల నోట్లతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి మహిళలు కుంకుమార్చనలూ నిర్వహించారు. కార్యక్రమంలో. ఆలయ కమిటీ సభ్యులు కడామ్ శ్రీనివాసులు బజరంగ్ దాల్ తాలూకా అధ్యక్షుడు సురేందర్. అర్చకులు. మహిళలు. భక్తులు. తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత దేవి ఉత్సవాల భాగంగా చిన్నారులకు సన్మానం.

కొల్లాపూర్ సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి. కోడేరు మండలం నర్సాయపల్లి గ్రామంలో దుర్గామాత ఉత్సవాల సందర్భంగా దుర్గామాత దేవి దగ్గర రాత్రి వనపర్తి జిల్లా నుంచి చిన్నారులు వచ్చి డాన్స్ కార్యక్రమాలు రాకేష్ మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు, తదుపరి చిన్నారులచే అమ్మవారు వేషధారణ అలంకరణ డాన్స్ కార్యక్రమాలు చేపట్టారు. తదనంతరం డాన్స్ మాస్టారుకు చిన్నారులకు దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో. గ్రామ ప్రజలు, పెద్దలు, యువకులు. తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు.

ముఖ్య అతిథులుగా పాల్గొన్న -సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్..




వెల్దండ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 26: వెల్దండ మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరిముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన పౌరుషం అస్తిత్వానికి ఆత్మగౌరవానికి ప్రతీక అని తెలియజేశారు. అనంతరం ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రేవల్లి రవి, రేవల్లి బాలస్వామి, ఎండి రషీద్, కొయ్యల పుల్లయ్య, తిరుపతి రెడ్డి, రేవల్లి రాఘవేందర్, రేవల్లి శ్రీనివాసులు, రామకృష్ణ, మల్లేష్, సత్యం, మస్తాన్, భిక్షపతి, దర్గయ్య, రమేష్, సాయి, కృష్ణయ్య, జంగయ్య, రాజు, శ్రీను, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షా కాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

రానున్న 48 గంటలు అధికారులు అప్రమత్తంగా ఉండి పరిస్థితి సమీక్షించి తగు చర్యలు చేపట్టాలి

పశువుల కాపరులు నీటి ప్రవాహ వరద ప్రాంతాలకు, కాజ్ వే ల వద్దకు, మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళవద్దు

జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వివిధ శాఖల అధికారులు,మండల ప్రత్యేక అధికారులు, ఎం పి.డి ఓ.లు, తహశీల్దార్ లతో

వర్షాల కారణంగా తలెత్తే పరిస్థితి లపై సమీక్షించిన కలెక్టర్



**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 26 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా అప్రమత్తంగా ఉంటూ ప్రాణ, ఆస్తి, పశు నష్టం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి. కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, వి.సి.ద్వారా ఎం.పి.డి.ఓ లు, తహశీల్దార్ లతో వర్షాలపై కలెక్టర్ సమీక్షించారు. రానున్న 48 గంటలు భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అప్రమత్తంగా ఉంటూ ముందస్తు చర్యలు తీసుకోవాలని, క్లౌడ్ బరస్ట్ జరిగితే అన్ని శాఖల అధికారులు పరిస్థితి ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. అధిక వర్షపాతం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనాలు అనుసరించి లో లెవెల్ కాజ్ వే ల దగ్గర వర్షపు నీరు ప్రవహించి వాహన దారులు, పాదచారులు, పశువులు చిక్కుకుని వర్షపు నీటిలో కొట్టుకుపోయే సంఘటనలు జరుగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్, ఆర్బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు .పట్టణ, గ్రామ ప్రాంతాలలో లోతట్టు ప్రాంతాల్లో ఉన్న నివాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ముఖ్యంగా పశువుల కాపరులు నీటి ప్రవాహం ఉన్న ప్రాంతాలకు, పొంగి ప్రవహించే కాజ్ వే ల వద్దకు వెళ్ళ కుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, మత్స్య కారులు చేపల వేటకు వెళ్ళ వద్దని,గ్రామ పంచాయతీ కార్యదర్శి లు టామ్ టామ్ ద్వారా గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. వర్షాల వలన ఎటువంటి సంఘటనలు జరిగినా ఎస్.పి., ఎస్.డి.ఆర్.ఎఫ్, అధికార యంత్రాగం కు సమాచారం అందించాలని అన్నారు. మండల స్థాయిలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసి 247 గంటలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మండల స్థాయిలో రాపిడ్ రెస్పాన్స్ టీమ్ లు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కూడా 247 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు,కంట్రోల్ రూమ్ 08542 241165 నెంబర్ కు ఎటువంటి సంఘటనలు జరిగినా కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలని తెలిపారు. వర్షాలు వలన నిండిన చెరువులు గండి పడి తెగి పోయే ప్రమాదం ఉందని ఇటువంటి చెరువులను,75 నుండి 100 శాతం నిండిన చెరువులను ఇరిగేషన్,తహశీల్దార్ లు, ఎం.పి.డి. ఓ లు పరిశీలించాలని అన్నారు. పాత, శిథిల భవనాలు లో ఉన్న వారిని, లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలు పంక్షన్ హాల్ లకు తరలించాలని ఆదేశించారు. మహబూబ్ నగర్, జడ్చర్ల మున్సిపాలిటీ అధికారులు అప్రమత్తంగా లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. చెరువులు గండి పడే అవకాశం ఉన్న చోట ఇసుక బస్తాలు, తగు పరికరాలు సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు కాజ్ వే ల వద్ద వర్షపు నీరు పొంగి ప్రవహించితే ప్రజలు ప్రయాణించకుండా బారికేడింగ్ ఏర్పాటు చేసి తగు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆర్ , పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వర్షాల వలన విద్యుత్ స్తంభాలు వద్ద కు వెళ్లి వాటిని ముట్టు కోవద్దని, విద్యుత్ షాక్ తగిలే ప్రమాదం ఉందని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్ సంబంధించి ఎటువంటి సంఘటనలు జరిగిన విద్యుత్ శాఖ ఎస్.సి. కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు 8712472127, 87124721 28 నెంబర్ల కు కాల్ చేసి లేదా వాట్సప్ చేసి సమాచారం అందించాలని అన్నారు. పంచాయతీలలో గ్రామ కార్యదర్శులు, గ్రామ పరిపాలన అధికారులను అప్రమత్తం చేయాలని అన్నారు. వర్షం ఎక్కువగా ఉంటే అంగన్ వాడి లకు లోకల్ హాలిడే ప్రకటించి మూసి వేయాలని అన్నారు. వర్షాల వలన నీటి ట్యాంక్ లు శుభ్రం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఆర్.డి. ఓ నవీన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి శ్రీ వామనవతారంలో భక్తులకు దర్శనం

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 60వ సంవత్సరపు వార్షిక బ్రహ్మోత్సవాలలో 5వరోజు స్వామివారు శ్రీ వామనవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని బ్రాహ్మణవాడలో కొలువుతీరిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 60వ సంవత్సరపు వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ అర్చకులు వంశి జోషి, కౌశిక్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారికి తెల్లవారుజామున పంచామృతాభిషేకం నిర్వహించి స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రులను పురస్కరించుకొని భక్తులు తెల్లవారుజాము నుండి ఆలయానికి విచ్చేసి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారిని దర్శనం చేసుకున్నారు. సాయంత్రం స్వామివారికి



ప్రత్యేక పూజలు నిర్వహించి వర్షాన్ని కూడా లెక్కచేయకుండా బ్రాహ్మణులు భక్తులు వాహనంపై ఆలయం చుట్టూ గోవింద నామాలు స్మరిస్తూ మేళతాళాల మధ్య ఊరేగించారు. అనంతరం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక మహా మంగళహారతి ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ అర్చకులు, బ్రాహ్మణులు, మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేయి పడకల ఆసుపత్రిని పరిశీలించిన కలెక్టర్



**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 26 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లా కేంద్రం లో నిర్మాణం లో ఉన్న బోధనా ఆసుపత్రి భవనాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం పరిశీలించారు. వెయ్యి పడకల బోధన ఆసుపత్రి భవనం ప్లాన్, నిర్మాణం ప్రగతి గురించి తెలంగాణ వైద్య మౌలిక సదుపాయాలు అభివృద్ధి సంస్థ ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ వెంట తెలంగాణ వైద్య మౌలిక సదుపాయాలు అభివృద్ధి సంస్థ ఈ ఈ వేణుగోపాల్, ఏ. ఈ. శరత్ చంద్ర తదితరులు ఉన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ఓ నిప్పురవ్వ

-చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు. కార్యక్రమలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి



**చిన్నంబావి,మండలం సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి : మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో శుక్రవారం చిట్యాల చాకలి ఐలమ్మ 130 వ జయంతి సందర్భంగా ఆమె ఫోటో కు దండ వేసి ఆమె సబ్బండ వర్గాల బాగు కోసం చేసిన పోరాట పటిమను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ - సాయుధ పోరాట యోధురాలు,సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి,మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచారు.అంతే కాకుండా భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీర వనిత.తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని దేశమంతా చాటిన నిప్పుకనిక,ధీర వనిత ఆమె.అందుకే,ఈరోజు తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జన్మదినం హైదరాబాద్ లోని రవీంద్రభారతి లో నిర్వహిస్తున్నారు.రాష్ట్రమంతా అధికారికంగా జరుపుకోవాలని ఆదేశించారు అన్నారు.ఈ కార్యక్రమలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి తో పాటు వర్కర్స్ నరేష్,ఆంజనేయులు హాస్టల్ చుట్టు పక్కల ప్రజలు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు




**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 26 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లా కలెక్టర్ కార్యాలయం లో శుక్ర వారం బతుకమ్మ వేడుకలు ఘనం గా నిర్వహించారు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పూజ చేసి బతుకమ్మ ప్రారంభించి మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమం లో కలెక్టరేట్ రెవెన్యూ ఉద్యోగులు, వివిధ శాఖల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# ధనలక్ష్మి అలంకరణలో భక్తులకు అమ్మవారి దర్శనం

కన్నుల పండుగగా 37 వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**కల్వకుర్తి,సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో కన్నుల పండుగగా 37 వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. 5 రోజు ధనలక్ష్మి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం సుప్రభాత సేవ, అభిషేకాలు, దంపతలచే సామూహిక కుంకుమార్చన ,వేద పారాయణం, విష్ణు సహస్రనామ పారాయణం, సాంస్కృతిక కార్యక్రమలు, సుధాకర్ రావు ధ్యానం వల్ల ఉపయోగం గురించి అవగాహన కల్పించారు. డిప్యూటీ తహశీల్దార్ రాఘవేంద్రర్ రెడ్డి ధనలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆనంతరం దేవాలయం చైర్మన్, ఉత్సవ కమిటీ అయినను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఆనతరం నైవేద్యం సమర్పించడం పెద్ద మంగళహారతి ఆనంతరం భక్తులకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గండె రవి లు తెలిపారు.ఆదే విధంగా సాయంత్రం 6 గంటలకు సత్య సాయి సేవా బృందం చే రుద్రాభిషేకం కార్యక్రమం ఉంటుంది అని,కోలాటాలు, దాండియా మంగళ హారతి



మంత్రపుష్పం తీర్థ ప్రసాదాలు పంపిణీ కార్యక్రమాలు నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గండె రవి, కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి లు గుండ్ల రేవంత్,డి నితిన్, కోశాధికారి లు పి గిరిబాబు,సంబ తరుణ్, ఆర్యవైశ్య మహాసభ సంఘం మండల పట్టణ అధ్యక్షులు ఆర్యవైశ్య అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు మహిలలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృప ఆశీస్సులు పొందారు.

# 28న కేటీఆర్ సభను విజయవంతం చేద్దాం

లోకల్ బాడీస్ ఎన్నికల్లో నల్లమల్ల నుంచి నగర మ్రోగించాలి

మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,

అచ్చంపేట ఇంచార్జ్ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఈనెల 28న కేటీఆర్ సభను విజయవంతం చేయాలని మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ గులాబీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో అచ్చంపేట నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మనోహర్ తో కలిసి ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో లోకల్ బాడీస్ ఎన్నికల్లో కూడా నల్లమల్ల గడ్డలో గులాబీ జెండా ఎగరడం ఖాయం అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ 23 నెలల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో పూర్తిగా విఫలమైందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా వర్షాల నేపథ్యంలో కూడా ఎలాంటి పరిస్థితుల్లో ఆరోజు వర్షం కురిసిన కూడా సభ కచ్చితంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన వివరించారు తద్వారా అచ్చంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల కెళ్ళి



గులాబీ శ్రేణులు కేటీఆర్ సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. అచ్చంపేట నల్లమల్ల ప్రాంతంలో నగర మ్రోగించి.. జిల్లా నుంచి రాష్ట్రస్థాయిలో గులాబి దంక మోగుతుందని ఆయన జోష్యం చెప్పారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు 420 హామీలతో గద్దెనెక్కి ప్రజలను విస్మరించారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని అన్నారు. విలేకరుల సమావేశంలో పోకల మనోహర్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, కర్ణాకర్ రావు, రవీందర్ రెడ్డి, నరసయ్య యాదవ్, కౌన్సిలర్ రమేష్ రావు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలి

వరద పరిస్థితులపై సమీక్ష సమావేశం

జిల్లా ఎస్పీ డి.జానకి



**మహబూబ్ నగర్ బ్యూరో (ప్రజా జ్యోతి సెప్టెంబర్ 26.** నిన్న అర్ధరాత్రి నుండి నిరంతరంగా వర్షాలు కురుస్తుండటంతో మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా వాగులు చెరువులు పొంగిపొర్లుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ డి. జానకి. స్వయంగా పరిస్థితులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహబూబ్‌నగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్త చెరువు పరివాహక ప్రాంతాలను సందర్శించి నీటి వృద్ధిని సమీక్షించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచనలు జారీ చేశారు. ఈ రాత్రి కూడా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తదనంతరం జిల్లా స్థాయి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి



రాబోయే మూడు రోజులు అతి భారీ వర్షాలు ఉంటాయని హెచ్చరించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ స్పందనతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా, రెవెన్యూ, రిలీఫ్ చర్యల్లో పోలీస్ అధికారులు మున్సిపల్ రెవెన్యూ ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పాల్గొని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి. డి.ఎస్.పి వెంకటేశ్వర్లు. వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య. ఇతర అధికారులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోయిల్ సాగర్ ప్రాజెక్టు వద్ద 7 గేట్ల ద్వారా నీటి విడుదల..



**దేవరకద్రసెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి** ఉమ్మడి జిల్లాలోని మధ్యతర హ ప్రాజెక్టు అయిన కోయిల్ సాగర్ ప్రాజెక్టు వద్ద శు క్రవారం అధికారులు 7గేట్లు ఓపెన్ చేశారు. తుఫాను కారణంగా వర్షాలు కురుస్తున్నందుకు ప్రాజెక్టులో రోజు రోజుకు నీటిమట్టం పెరగడం వల్ల అధికారులు గేట్లు ఓపెన్ చేయడం జరిగింది. ప్రాజెక్టు చుట్టుపక్కల ఉన్న ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు. దసరా సందర్భంగా సాగర్ కు సందర్శకుల తాకిడి పెరిగింది. ప్రాజెక్టు వద్ద పోలీసులను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ప్రాజెక్టు వద్ద ఎవరు కూడా సెల్ఫీ ఫోటోలు దిగరాదని అధికారులు సూచించారు.

## ఉద్యోగ నియామక పత్రాలను అందజేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి





**కల్వకుర్తి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):**ప్రముఖ ఎం.ఎన్.సి కంపెనీలో ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి మాసబ్ ట్యాంక్ లోని కార్యాలయంలో శుక్రవారం నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ...ఎం ఎన్ సి కంపెనీలో విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేసే విధానం ప్రధానంగా వెనకబడిన తరగతుల కుటుంబాల యువతకు ప్రాధాన్యతనిస్తు కొనసాగుతుందని,ఈ ప్రక్రియలో విద్యార్థులకు ముందుగా ఒక నెలపాటు ఇంటెన్సివ్ ట్రైనింగ్ తర్వాత, ప్రాక్టికల్ పనితీరు, ఇంటర్వ్యూ ఫలితాల ఆధారంగా ఎంపిక జరుగుతుందని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులు కూడా కష్టపడి నేర్చుకుంటే అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు పొందగలరని నిరూపిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఉద్యోగ అవకాశాలు పొందిన విద్యార్థుల వార్షిక ఆదాయం సుమారు రూ.6 లక్షలు ఉంటుందని, ఈ కంపెనీలో గతేదాది 62 మందికి పైగా విద్యార్థులకు టాస్క్ ద్వారా ఉద్యోగ అవకాశాలు లభించాయని, వారితో పాటు ఈ సంవత్సరం మరో 5 మంది విద్యార్థులు కూడా ఎంపికై ఈరోజు నియామక పత్రాలు అందుకున్నారని చెప్పారు.ఆర్థిక వెనకబడిన విద్యార్థులకు మంచి వార్షిక ఆదాయంతో ఉద్యోగావకాశాలు కల్పిస్తు వారికి వారి కుటుంబాలకు ఆనందంతో పాటు ఆర్థిక భరోసానిస్తున్న ఈ ప్రక్రియలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని సుంకిరెడ్డి పేర్కొన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు టాస్క్ బృందానికి, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో టాస్క్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర ఎంతో కీలకం:






జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి సెప్టెంబర్26:** ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. రానున్న స్థానిక సంస్థల (గ్రామపంచాయతీ) 2025, రెండవ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఆర్వోలు, ఏఆర్ఓలకు స్టేజ్ 1, స్టేజ్ 2 ఎన్నికల నిర్వహణపై శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద గల బాలికల గురుకుల/ కస్తూర్బా పాఠశాలల్లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటుగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని, కావున ఆర్వోలు అత్యంత జాగ్రత్తగా తమ ఎన్నికల విధులను నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కరదీపికలో ప్రతి ఒక్క పేజీని తప్పకుండా చదివి, అర్థం చేసుకోవాలని సూచించారు. ఏమైనా అనుమానాలు ఉంటే శిక్షణలోనే నివృత్తి చేసుకోవాలని చెప్పారు. పంచాయతీ రాజ్ చట్టం – 2018, అలాగే ఎన్నికల సంఘం హ్యాండ్ బుక్ లో నిర్దేశించిన సూచనల మేరకు విధులను జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో నామినేషన్లు, నామినేషన్లను అనుమతించడం, తిరస్కరించడం, నామినేషన్ల పరిశీలన( స్క్రూటినీ ) ప్రక్రియలు చాలా ముఖ్యమైనవని,ఆయా ప్రక్రియల నిర్వహణలో ఆర్వోలు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఆర్వోలు ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ఎలాంటి తారతమ్యాలు లేకుండా, పూర్తి పారదర్శకత పాటించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, డీ ఈ ఓ గోవింద రాజులు, ఆర్వోలు, ఏఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలి:







జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి సెప్టెంబర్26** :మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించి, నారాయణపేట జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్ లో మాదకద్రవ్యాల నిషేధం(యాంటీ నార్కోటిక్)పై ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం డ్రగ్స్ పై సీరియస్ గా ఉందని మన జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎవరైనా రైతు తన పొలంలో గంజాయి సాగు చేస్తున్నట్లు రుజువు అయితే అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ పరంగా లబ్ది చేకూరే సంక్షేమ పథకాలన్నీ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఏ ఈ వో లు క్షేత్రస్థాయి పరిశీలన కు వెళ్ళి గంజాయి సాగు పై నిఘా పెట్టేలా ఆదేశించాలని అదనపు కలెక్టర్ డీ ఏ వో జాన్ సుధాకర్ ను ఆదేశించారు. జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలతో పాటు జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి, ఆయా కమిటీల నేతృత్వంలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. మహా నగరాలలో పాఠశాల విద్యార్థులకు చాక్లెట్ రూపంలో మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నారని చెప్పారు. మన జిల్లాలో పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, డిగ్రీ,జూనియర్ జూనియర్ కళాశాలలోనే కాకుండా పాఠశాలలలోనూ మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. సమావేశంలో డి.ఎస్.పి నల్లపు లింగయ్య మాట్లాడుతూ .. మక్తల్, ఊట్కూర్ లో గంజాయి పట్టుకుని కేసులు నమోదు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లాలోని జూనియర్, డిగ్రీ కళాశాలలలో పాటు మిగతా విద్యా సంస్థలలో కూడా డ్రగ్స్ నిషేధంపై విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని చెప్పారు. పోలీసు శాఖ, ఎక్సైజ్ శాఖ అధికారులే కాకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో మాదకద్రవ్యాల నిషేధాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని ఆయన సూచించారు. జిల్లాలో జరిగే ప్రతీ కార్యక్రమంలో మాదకద్ర వేల నిషేధ అంశాన్ని ఒక సబ్జెక్టు గా పెట్టుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డీ.ఐ.ఈ.వో సుదర్శన్, వైద్య శాఖ అధికారి బిక్షపతి, కలెక్టరేట్ సీ సెక్షన్ అధికారిని అఖిల ప్రసన్న,ఎక్సైజ్ ఎస్.ఐ,తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకర్ లు ప్రాధాన్యత రంగాలకు వంద శాతం రుణాలు అందించాలి

: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 26 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** బ్యాంకర్ లు ప్రాధాన్యత రంగాలకు వంద శాతం రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని ఎన్.ఐ.సి కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిసిసి/డియల్సి సమావేశం నిర్వహించారు. మార్చి 2025–జూన్ 2025 మొదటి త్రైమాసికంలో ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు, ఇతర బ్యాంకింగ్ సంబంధిత సమస్యలతో సహా వార్షిక క్రెడిట్ ప్లాన్ యొక్క వివిధ రంగాల కింద పథకం/కార్యకలాపాల అమలులో జిల్లాలో సాధించిన పురోగతిని సమీక్షించి సూచనలు చేశారు. కేసిసి ఖరీఫ్ పంట రుణాల మంజూరు, పంపిణీని పూర్తి చేయాలని సూచించారు. ఏ ఐ ఎఫ్, ప్రాధాన్యతా రంగ రుణాలను పెంచడానికి మెరుగుపరచడానికి, పెండింగ్‌లో ఉన్న ఎస్ హెచ్ జీ, ఎం సిపిలను అక్టోబర్ 6 లోగా గ్రౌండింగ్ చేయాలి, పీ డబ్ల్యు డి లు, మహిళా కౌమారదశలు, సీనియర్ సిటిజన్లకు ఎస్ హెచ్ జీ, రుణాలు మంజూరు చేయాలి. బ్యాంకుల్లో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ/ఎస్టీ రుణాలు మంజూరు చేయాలి, పిఎం ఈ జిపి దరఖాస్తులను సాధారణ కారణాలతో తిరస్కరించకూడదు. పీ డబ్ల్యు డిలకు ర్యాంప్ సౌకర్యాన్ని బ్యాంకు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ , ఆర్.బి.ఐ లీడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ దేబోజిత్ బారువా,నాబార్డ్ అభివృద్ధి అధికారి షణ్ముకా చారి , ఎల్.డి.ఏం.చంద్ర శేఖర్, అన్ని బ్యాంక్ కంట్రోలర్, బ్రాంచ్ మేనేజర్ మరియు బ్యాంక్ అధికారులు మరియు జిల్లా అధికారి అన్ని లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

# మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు.



**వెల్దండ (ప్రజా జ్యోతి)సెప్టెంబర్ 26:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు అయిన శుక్రవారం వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామంలోని శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో యువశక్తి యువజన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటుచేసిన అమ్మవారు మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు అమ్మవారికి, ప్రాతః కాల అర్చనలు, ప్రత్యేక పూజలు చేసి, పట్టు వస్త్రాలతో అలంకరణ చేశారు. ఐదవ రోజు ధ్యాప కల్పన అమరేందర్ రెడ్డి దంపతులు పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరము మహిళా భక్తులు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి బతుకమ్మ ఆటలు ఆడారు. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉత్సాహ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ భక్తులు మహిళలు ఉత్సవ కమిటీ సభ్యులు తదితరు పాల్గొన్నారు.

# త్యాగాల ధైర్యం సామాజిక సమానత్వానికి మార్గదర్శకం చాకలి ఐలమ్మ

## పంచాయతీ సెక్రటరీ బండ రమేష్

### ఘనంగా చాకలి ఐలమ్మ 131 జయంతి

**కల్వకుర్తి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)** త్యాగాల ధైర్యం సామాజిక సమానత్వానికి మార్గదర్శకం చాకలి ఐలమ్మ అని పంచాయతీ సెక్రెటరీ బండ రమేష్ అన్నారు. శుక్రవారం కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో రజాక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ131 జయంతి వేడుకల్లో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అన్నారు.మొక్కవోని ధైర్యంతో రోకలి బండ చేతబూని గూండాలను తరిమి కొట్టింది. కాలినడకన వెళ్లి దొరకు సవాలు విసిరింది. అయిలమ్మ భూపోరాటం విజయంతో పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడిచేసి ధాన్యాన్ని ప్రజలకు పంచారు. అలాగే 90 ఎకరాల దొర భూమిని కూడా ప్రజలకు పంచారు. అయిలమ్మ భూపోరాటంతో మొదలుకొని సాయుధ పోరాటం చివరి వరకు నాలుగు వేలమంది ఉత్పత్తి కులాల వారు అమరులయ్యారు. 10 లక్షల ఎకరాల భూమి పంపకం జరిగింది. ఆమె పూర్తి పేరు చిట్యాల ఐలమ్మ పుట్టిన గ్రామం కిష్టాపురం రాయపర్తి మండలం వరంగల్ జిల్లా. ఆమె లక్ష్యం ఆశయం సిద్ధాంతాలు రాజకీయ ఉద్యమ పాత్ర తెలంగాణ రైతంగ సాయిధ పోరాటం, ఆ సమయంలో దొరల భూస్వాముల ప్రజలపై



దాడులు చేస్తుంటే ప్రజల దగ్గర వడ్డీలు చేస్తుంటే దొరల తుపాకుల తూటాలకు ఎదురు తిరిగి పోరాటం చేసింది. ఆమె భూమి సాగు చేసుకోవడానికి పడ్డ కష్టాలు న్యాయ సమస్యలకు దోపిడీకి వ్యవహరించే ఎన్నో కష్టాలు ఎదురుకొని కుటుంబ జీవనం కొరకు ప్రజల కొరకు పోరాటం చేసింది. భూస్వాములు దొరలు ప్రజలపై చేసే అరాచకాలను చూడలేక ఆమె ఆంధ్ర మహాసభల్లో కమ్యూనిస్టు ఉద్యమాల్లో పాల్గొన్నది. అప్పటినుండి భూస్వాములను దొరలను తరిమి కొట్టడానికి తుపాకీ చేత పార్టీ తరిమి కొట్టి పేద ప్రజలకు న్యాయం చేసే విధంగా పోరాటాలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో రజాక సంఘం సభ్యులు తాంద్ర తిరుపతి, శ్రీనివాసులు, మోటాపురం స్టైలాబ్, ఆంజనేయులు, యాదగిరి ,శ్రీను, అంజి, సాయిరాం,పవన్, సాయి, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం షాపుల కేటాయింపుకు నోటిఫికేషన్

**నాగర్ కర్నూల్ : 26 సెప్టెంబర్(ప్రజా జ్యోతి** తెలంగాణ ప్రభుత్వం మద్యనిషేధ,అబ్కారి శాఖ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎక్సైజ్ 2025-2027 లీజ్ కాలానికి రిటైల్ మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్ ను ప్రకటించింది .డిసెంబర్ 1,



2025 నుండి నవంబర్ 30-2027 వరకు లీజ్ కాలం అమల్లో ఉంటుంది.జిల్లా వ్యాప్తంగా మొత్తం 67 దుకాణాలు కేటాయించబడతాయని.వీటిలో 51 దుకాణాలు సంవత్సరానికి రూ.55 లక్షల స్లాబ్‌లో మిగతా 16 దుకాణాలు సంవత్సరానికి రూ.50 లక్షల స్లాబ్‌లో ఉంటాయని దరఖాస్తులు స్వీకరణ సెప్టెంబర్ 26-2025న,ప్రారంభమై అక్టోబర్ 18 2025 సా:5 గంటల వరకు ప్రతి రోజు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు దరఖాస్తులను జిల్లా కార్యాలయ సముదాయం 1వ అంతస్తు గది నం. 17,డిప్యూటీ కమిషనర్, మద్యనిషేధ మరియు అబ్కారి కార్యాలయం, మహబూబ్‌నగర్ డివిజన్,మద్యనిషేధ అబ్కారి శాఖ కమిషనర్ కార్యాలయం హైదరాబాద్ లో సమర్పించవచ్చని,లక్కీడ్రా అక్టోబర్ 23, 2025 న కాన్ఫరెన్స్ హాల్ గ్రౌండ్ ఫ్లోర్ సమగ్ర జిల్లా కార్యాలయం నాగర్‌కర్నూల్ లో ఉంటుందని, దరఖాస్తు ఫారాలు జిల్లా మద్యనిషేధ అబ్కారి శాఖ అధికారి కార్యాలయం నాగర్‌కర్నూల్ వద్ద అందుబాటులో ఉంటాయని, లో దరఖాస్తు చేసుకోవాలాలని తెలిపారు.ఒక్కొక్క షాప్‌కు రూపాయలు 3 లక్షల తిరిగి చెల్లించని ఫీజు జాతీయీకృత బ్యాంక్ డ్రాఫ్ట్ లేదా చలాన్ లో చెల్లించాలని, 3 పాస్ పోర్ట్ ఫోటోలు, ఆధార్, పాన్ కార్డు ప్రతులు, రిజర్వేషన్ వర్గాల వారికి కులధృవీకరణ పత్రం, షెడ్యూల్ వర్గాల వారికి ఎస్.టి ధ్రువ పత్రంతో దరఖాస్తు చేసుకోవాలని ఏవైనా సమస్యలు ఉంటే డిప్యూటీ కమిషనర్, జిల్లా మద్యనిషేధ అబ్కరి శాఖాధికారికి లేదా స్టేషన్ హౌస్ అధికారిని సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.

## మొబైల్ క్యాంటీన్ వాహనాన్ని అందించిన ఎమ్మెల్యే..



**దేవరకద్ర సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి** ఇందిరా మహిళా శక్తి పథకం కింద మండల పరిధిలోని కోయిల్ సాగర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులు మొ బీనా బేగంకు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి మొబైల్ క్యాంటీన్ వాహనాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

-శిబిరాన్ని ప్రారంభించిన సినీ హీరో గౌతమ్ కృష్ణ

-200 మందికి ఉచితంగా వైద్య సేవలు

-డాక్టర్ జగదీశ్ మణికంఠ






**నాగర్ కర్నూల్ : 26 సెప్టెంబర్(ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం శ్రీ తుల్జా భవాని వారియర్స్ మరియు శ్రీ మణికంఠ గ్యాస్ట్రో హాస్పిటల్ సంయుక్తంగా నిర్వహించిన మెగా వైద్య శిబిరం విజయవంతం అయ్యింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సినీ హీరో బిగ్ బాస్ ఫేమ్ గౌతమ్ కృష్ణ పట్టణంలో సందడి చే ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుల్జా భవాని అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. హెల్త్ క్యాంపు చాలా మందికి ఉపయోగపడుతుందని ఇలాంటి కార్యక్రమాలు ప్రతిఒక్కరు చేయాన్నాను. ఈ కార్యక్రమనికి ఆహ్వానించిన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.డాక్టర్ జగదీష్ మణికంఠ మాట్లాడుతూ మా శ్రీ మణికంఠ గ్యాస్ట్రో హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వర్షంలో కూడా మంచి స్పందన వచ్చిందని 200 మంది ప్రజలు క్యాంపు లో పాల్గొన్ని ఉచితంగా వైద్య సేవలు పొందారని భవిష్యత్లో కచ్చితంగా ఇంకా మంచి కార్యక్రమాలు చేయడానికి మా శ్రీ మణికంఠ గ్యాస్ట్రో హాస్పిటల్ ముందుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ చైర్మన్ మనోజ్,కమిటీ అధ్యక్షులు హౌడేకర్ నవీన్,కార్యదర్శి సతీష్, సహాయంకార్యదర్శులు హౌడేకర్ రాఘవ్,నవీన్ పి జే, మొల్కరి సంతోష్, భవాని ప్రసాద్,ముఖేష్, సిబ్బంది కలీం, భాగ్యలక్ష్మి, లోకేష్, ఐశ్వర్య,కాషమ్మ, ధర్మేందర్,సుస్మిత,లక్ష్మి పాల్గొన్నారు.